RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 మంగళవారం 20 ఆగస్టు 2024 | Digital Edition

# మేము వినగలుగుతున్నాం..

# మీరు ఉన్నందుకు థాంక్యూ సీఎం

### ముఖ్యమంత్రితో రాఖీ సంబురాల్లో వినికిడి లోపాల నుంచి కోలుకున్న చిన్నారులు



**మన సాక్షి గొంతుక డెస్క్**

ప్రజాప్రభుత్వ సహాయంతో శస్త్రచికిత్సలు చేయించుకుని వినికిడి లోపాల నుంచి కోలుకున్న పలువురు చిన్నారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాఖీలు కట్టి ప్రేమాభిమానాలు చాటుకున్నారు. ఇటీవల విజయవంతంగా సర్జరీలు చేయించుకున్న చిన్నారుల్లో కొందరు తమ కుటుంబాలతో కలిసి సోమవారం సచివాలయానికి వచ్చి ముఖ్యమంత్రితో రాఖీ సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో పిల్లలు ఎవరైనా ఖరీదైన వైద్యం అందక మూగ, చెవిటి వారుగా మిగిలిపోవద్దని చెప్పారు. అలాంటి వారికి ఎంత ఖర్చయినా సరే వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించినందుకు పిల్లల కుటుంబీకులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఠి ఈ ఎన్ టి ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆనంద్ ఆచార్య , వైద్యురాలు డాక్టర్ డీకే వీణ పాల్గొన్నారు. పుట్టుకతో వినికిడి సమస్యలున్న పిల్లలకు ఐదేండ్ల వయసులోపు చికిత్స అందిస్తే కోలుకునే అవకాశాలు ఎక్కువ. రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అలాంటి చిన్నారుల వైద్యానికి అవసరమైన సహాయాన్ని వేగంగా అందిస్తున్నారు. హైదరాబాద్ కోఠిలోని ఈఎన్‌టీ ఆసుపత్రిలో కోక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు ఇటీవల పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయి. ఎల్‌వోసీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా చిన్నారులకు ఉచితంగా సర్జరీలు చేయడం, ఖరీదైన వినికిడి యంత్రాలు అందిస్తున్నారు.

# సోదరి కవితను గుర్తు చేసుకుంటూ

## కేటీఆర్ చేసిన ఆసక్తికర ట్వీట్

**రాఖీ కట్టలేకపోవచ్చు కానీ నువ్వు కష్టపడినా నేను నీకు అండగా ఉంటాను**



**మన సాక్షి గొంతుక డెస్క్**

రాఖీ పండుగ సందర్భంగా దేశ వ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. సామాన్యులతో పాటు సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు కూడా రాఖీ పండుగను జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో జైల్లో ఉన్న తన సోదరి కల్వకుంట్ల కవితను ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఎమోషనల్ పోస్ట్ చేశారు. ఈరోజు తన సోదరి కవిత తనకు రాఖీ కట్టలేకపోవచ్చునని, అయితే ఆమె ఏ కష్టాలు వచ్చినా తనకు అండగా ఉంటానని కేటీఆర్ అన్నారు. ఎక్స్ లో కేటీఆర్ ఏమన్నారంటే.. ఈరోజు రాఖీ కట్టలేకపోవచ్చు. కానీ నువ్వు కష్టపడినా నేను నీకు అండగా ఉంటాను' అంటూ పోస్ట్ చేశాడు. ఈ పోస్ట్కి లవ్ సింబల్ ను జోడించారు. అంతకుముందు, సోదరి కవిత కేటీఆర్ కు కట్టిన రాఖీ చిత్రాన్ని పంచుకున్నారు. అయితే ఈసారి ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఆమె తీహార్ జైలులో ఉన్నారు. ఐదు నెలలకు పైగా ఆమె జైల్లోనే ఉన్నారు. బెయిల్ కోసం ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టులో పలుమార్లు విచారణ జరిగినా బెయిల్ మంజూరు కాలేదు. ఈ క్రమంలో వారానికి ఒకటి రెండు సార్లు కేటీఆర్ జైలుకు వెళ్లి కవితతో ములాఖత్ అవుతున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా తన ఎక్స్ ఖాతాలో సోదరి కవితను గుర్తు చేసుకుంటూ కేటీఆర్ చేసిన ఆసక్తికర ట్వీట్ వైరల్గా మారింది.

# ప్రతి అన్నకు, తమ్ముడికి రాఖీ శుభాకాంక్షలు

**మన సాక్షి గొంతుక డెస్క్**



సోదరులకు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. " నా జీవితంలో, రాజకీయ ప్రస్థానంలో అడుగడుగునా అండగా ఉంటూ .. రక్త సంబంధం లేకపోయినా.. వైఎస్సార్ అనే బంధంతో నాకు తోబుట్టువుల్లాగ నిలబడి, అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుకుంటూ... రక్షణగా నిలబడ్డ ప్రతి అన్నకు, ప్రతి తమ్ముడికి రాఖీ పండుగ శుభాకాంక్షలు" అని తెలిపారు.

రాఖీ పండుగను పురస్కరించుకుని సోదరులకు ఏపీసీసీ చీఫ్ వైఎస్, షర్మిల రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. " నా జీవితంలో, రాజకీయ ప్రస్థానంలో అడుగడుగునా అండగా ఉంటూ రక్త సంబంధం లేకపోయినా.. వైఎస్సార్ అనే బంధంతో నాకు తోబుట్టువుల్లాగ నిలబడి, అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుకుంటూ... రక్షణగా నిలబడ్డ ప్రతి అన్నకు, ప్రతి తమ్ముడికి రాఖీ పండుగ శుభాకాంక్షలు" అని తెలిపారు. వెలకట్టలేని బంధాలను, వదులుకోలేని అనుబంధాలను గుర్తు చేసే మధుర బంధమే రక్షాబంధనం అని అన్నారు. "దేవుడు మిమ్మల్ని చల్లగా చూడాలని నా ప్రార్థన" అంటూ వైఎస్ షర్మిల పేర్కొన్నారు.

# రాఖీపండుగ వేళ విషాదం..

## తమ్ముడికి రాఖీ కట్టి కన్నుమూసిన అక్క

**మన సాక్షి గొంతుక డెస్క్**



కొన ఊపిరితో ఉన్న తాను రక్షాబంధన్ వరకు ఉంటానో లేదోనని భావించి శనివారం రాత్రి తమ్ముడు, అన్నలకు రాఖీ కట్టింది. ఆ తరువాత గంటల వ్యవధిలోనే తుదిశ్వాస విడిచింది. కళ్ల ముందే తమ కూతురు ప్రాణాలు కోల్పోవడంతో ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. తోడబుట్టిన వారి రోదనలు మిన్నంటాయిపవిత్రమైన రాఖీ పండుగపూట మహబూబాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఆస్పత్రిలో కొన ఊపిరితో ఉన్న ఓ యువతి తన సోదరులకు రాఖీ కట్టి కన్నుమూసింది. ఈ ఘటన స్థానికులతో పాటు విషయం తెలిసిన ప్రతి ఒక్కరినీ కన్నీళు పెట్టించింది. జిల్లాలోని నర్సింహులపేట మండలం కోదాడలో డిప్లొమా చదువుతున్న ఓ యువతి ప్రేమ పేరుతో ఓ ఆకతాయి వేధిస్తుండటంతో మనస్తాపం చెంది గడ్డిమందు తాగి ఆత్మ హత్యాయత్నం చేసింది.

# బాహుబలి' సినిమాని

# ప్రభాస్ లేకుండా ఊహించలేం'

**మన సాక్షి గొంతుక డెస్క్**



పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ రేంజ్ రోజురోజుకీ పెరిగిపోతోంది. బాహుబలితో వరల్డ్ వైడ్ గా పాపులర్ అయిన డార్లింగ్ ఇప్పుడు సలార్, కల్కి సూపర్ హిట్స్ తో క్రేజ్ లో నెక్స్ట్ లెవెల్ కి వెళ్లిపోయాడు. ఇంటర్నేషనల్ స్టార్స్ సైతం ప్రభాస్ నటన, పాపులారిటీపై ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభాస్ ను ఆకాశానికెత్తేశారు. క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన ప్రభాస్ పై ఆసక్తికర కామెంట్స్ చేశారు. ' దేశంలో పలు రంగాల అభివృద్ధిలో క్షత్రియుల పాత్ర ఎంతో ఉంది. సినీ రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తుల్లో కృష్టం రాజు ఒకరు. ఆయన పేరు లేకుండా తెలుగు సినిమా పేరు చెప్పలేం. ప్రభాస్ నటన, పాపులారిటీపై ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభాస్ ను ఆకాశానికెత్తేశారు. దేశంలో పలు రంగాల అభివృద్ధిలో క్షత్రియ పాత్ర ఎంతో ఉంది. సినీ రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తుల్లో కృష్ణం రాజు ఒకరు. ఆయన పేరు లేకుండా తెలుగు సినిమా పేరు చెప్పలేం. కృష్ణంరాజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. ఇక హాలీవుడికి పోటీ ఇచ్చిన 'బాహుబలి' సినిమాని ప్రభాస్ లేకుండా ఊహించలేం' అని చెప్పుకొచ్చారు రేవంత్ రెడ్డి.

# అధికారంలోకి వచ్చాక అన్ని పేర్లు మారుస్తాం:

**కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు**



**మన సాక్షి గొంతుక డెస్క్**

తెలంగాణ సచివాలయం ముందు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు జోరుగా సాగుతున్నాయి. ఈనెల 20న రాజీవ్గాంధీ జయంతి సందర్భంగా.. తెలంగాణ ప్రభుత్వం ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తోంది. అయితే సచివాలయానికి ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడాన్ని బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోంది. తెలంగాణ సచివాలయం ముందు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు జోరుగా సాగుతున్నాయి. ఈనెల 20న రాజీవ్గాంధీ జయంతి సందర్భంగా.. తెలంగాణ ప్రభుత్వం ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తోంది. అయితే సచివాలయానికి ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడాన్ని బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోంది.

# ఎడ్ల మధుసూదన్ రెడ్డి ఆర్ధిక సహాయం

**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**



నిరుపేద ఆడబిడ్డ వివాహానికి ఎడ్ల మదుసూదన్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. బచ్చన్నపేట మండలంలోని గంగాపూరం గ్రామానికి చెందిన కర్ణలరజిత,కి.శే సుదర్శన్ దంపతులకు కుమార్తె రేఖ వివాహానికి ఎమ్ఎస్ఆర్ యూత్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎడ్ల మదుసూదన్ రెడ్డి ఆర్ధిక సహాయం అందించారు. గ్రామస్థులు మాట్లాడుతూ ఎడ్ల మదుసూదన్ రెడ్డి గ్రామంలో నిరుపేదలకు సహాయం అందించి అందరికి అండగా నిలుస్తున్నారు నిరుపేదల ఆపద్బాంధవుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.నర్సింహులు,జె.సదానందం,జి.నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి హార్ధిక సహాయం



ఆగస్టు19 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల పరిధిలో

రహీంఖాన్ పేట గ్రామములో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దుంప ఇదయ్య కూతురు రేణుక అనారోగ్యంతో చనిపోవడం జరిగింది,విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులు కోప్పుల హరిదీప్ రెడ్డి 5000/- రూపాయలు ఆర్థికసాయం అందించారు,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుదగాని లింగయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు అంజయ్య,కర్రే అయిలయ్య,నియోజకవర్గ యూత్ కార్యదర్శి బండి నరేష్,బూడిద మహేష్,గ్రామ నాయకులు కర్రే మల్లయ్య, గుండ కోటి లింగం,దుంప శివయ్య,దుంప రవి,సుధగాని లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా పంపర బుగ్గమ్మ గారి ప్రథమ వర్ధంతి వేడుకలు

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**



మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన పంపర బుగ్గమ్మ గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి వర్ధంతిని వారి కొడుకులు-కోడళ్ళు

పంపర రాంచంద్రయ్య - రాజమణి,పంపర మల్లేషం-బాలమణి-బాలనర్సమ్మ,పంపర సత్యనారాయణ - మహాలక్ష్మి,కుమార్తెలు - అల్లుళు ్ర.గౌటె తిరుపతమ్మ - కీ?శే? యాదగిరి,పూస రాజవ్వ - యాదగిరి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పంపర వీరయ్య బుగ్గమ్మ దంపతుల విగ్రహాలకు ఆదివారం పూల మాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు.పంపర బుగ్గమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా పంపర వీరయ్య బుగ్గమ్మ ల విగ్రహాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మనుమండ్లు, మనుమరాళ్ళు,బంధు మిత్రులు పాల్గొన్నారు.

# జనగామ అమ్మ ఫౌండేషన్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ నమిలే ఎల్లయ్య గారి జ్ఞాపకార్థం వారి కుమారులు నమిలే శంకర్,సుమన్ చిద్విలాస్,లక్కీ లిఖిత్ వారి కుటుంబ సభ్యులు స్థానిక రైల్వే స్టేషన్ వద్ద నిరాశ్రయులకు నిరుపేదలకు దాదాపు 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఘనంగా తమ తండ్రిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్,ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా నమిల ఎల్లయ్య గారి జ్ఞాపకార్థం కుమారులు నమిలే శంకర్ సుమన్ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమం నిర్వహిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారని కొనియాడారు.ఈ సేవా కార్యక్రమంలో ధర్మపురి శ్రీనివాస్,చెంచారపు బుచ్చిరెడ్డి,జక్కుల వేణుమాధవ్,చింతకింది మల్లేష్, ఎం.డి అజరుద్దీన్,యారా మల్లేష్,సాయి చందు,కొత్తపల్లి సుధాకర్,కొత్తపల్లి ప్రకాష్,రాజు, సాయిరాం,తదితరులు పాల్గొన్నారు.

# మండల అధ్యక్షునిపై దాడిని ఖండిస్తున్న బిజెపి నాయకులు

**మన సాక్షి గొంతుక న్యూస్ గండీడ్ ఆగస్టు 19**



పుదూరు మండల అధ్యక్షుడు రాఘవేందర్ పై దాడిని ఖండిస్తూ గండీడ్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఓ వ్యక్తి మన్నెగూడ నుంచి పూదూరు వరకు ఇద్దరు కానిస్టేబుళ్లు ఒక హెూంగార్డు ఓ వ్యక్తి తన వెహికిల్ లో ఎక్కించుకొని రాఘవేందర్ ను హత్య చేయడానికి సహకరించిన కానిస్టేబుల్ లను హెూంగార్డును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది హత్య యత్నానికి పాల్పడడం జరిగింది ఓ వ్యక్తి ఏ పార్టీ ఎమ్మెల్యే అధికారంలో ఉంటే వారికి అనుచరుడిగా పనిచేస్తూ దళితుల భూములను లమేడి పట్టా భూములను ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి చూస్తాడు బిజెపి మండల అధ్యక్షుడు రాఘవేందర్ కలెక్టర్ కు మరియు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన సందర్భంగా అతనిపై దాడి చేయడం జరిగింది. శంకర్ నాయక్ మాట్లాడుతూ ఖబర్దార్ బిడ్డ నీ ఆటలు సాగనివ్వము కాంగ్రెస్ ప్రభుత్వం మూడు రాష్ట్రాల్లో అధికారంలో ఉంటే 20 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంది సెంట్రల్ లో బిజెపి గవర్నమెంట్ ఉంది రాబోయే కాలంలో బీజేపీ అధికారంలోకి వస్తుంది పోలీసులను ఎస్ఐ సిఐలను హెచ్చరిస్తూ కాంగ్రెస్ నాయకులకు అండగా నిలిస్తే భవిష్యత్తులో పెద్ద ఉద్యమం చేయడం జరుగుతుది హెచ్చరించడం జరిగింది

ఈ కార్యక్రమంలో. అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ నాయక్. బిజెపి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి. జనరల్ సెక్రటరీ కుదుముల రాజు. యువ మోర్చా అధ్యక్షులు రవీందర్. కిసాన్ మోర్చా అధ్యక్షులు సంటైం వెంకటయ్య. బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# వెంకటేష్ అన్న కు మాజీ ఎంపీపీ నిర్మల రక్షాబంధనం..

**అన్న అంటూ వెంకటేష్ ను ఆప్యాయంగా పలకరించి రాఖీ కట్టిన మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్**



తెలంగాణ రాష్ట్రంలో అధికారపక్షమైనా, ప్రతిపక్షమైనా.. చివరికి ప్రజలైనా ప్రేమగా పిలుచుకునే వెంకటేష్ అన్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సాయం చేసే దయగల హృదయం ఉన్న వ్యక్తి ఉప్పల వెంకటేష్ అన్న వారికీ, తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నకు కు కూడా రక్షాబంధనాన్ని కట్టి మరోసారి తన సోదర తత్వాన్ని చాటారు. సోమవారం వెంకటేష్ అన్న నివాసంలో వచ్చిన నిర్మల, ఉప్పల వెంకటేష్ అన్న మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయనను ఆప్యాయంగా పలకరించిన నిర్మల అన్న అంటూ రాఖీ కట్టారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నిస్వార్ధంగా నిరంతరం ప్రజల్లో ఒకరిగా ఉండి వారి సేవే పరమార్ధంగా జీవించే నిర్మల అందరికీ ఆదర్శమని అన్నారు. ఆమె చేత రాఖీ కట్టించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

జనగామ జిల్లాలో ఉన్న చెరువులను గోదావరి జలాలతో నింపాలని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాసారపు కరుణాకర్ సోమవారం జనగామ కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.రవీందర్ కి వినతిపత్రం అందజేశారు.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**


# బిజెపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన బేజాడి

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**



మండలంలోని వడ్లకొండ గ్రామ బీజేపీ బూత్ కమిటీ కన్వీనర్ కర్రే శ్రవణ్ కుమార్ తండ్రి చంద్రయ్య గారు ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని బాధిత కుటుంబాన్ని బిజెపి డోర్నకల్ అసెంబ్లీ ప్రబారి,బిజెపి రాష్ట్ర నాయకులు బేజాడి బీరప్ప పరామర్శించి వారి కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉంటామని కార్యకర్త సోదరులకు ఏ కష్టం వచ్చినా వ్యక్తిగతంగా అండగా ఉంటానని ఈ సందర్భంగా భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నామాల మహేందర్,గోరిగే మహేష్,సురేష్ శ్రీను మరియు కురుమ కులసంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రుణమాఫీ కాని రైతులందరితో ...... నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా ధర్నా



## తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్

### మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లాలోని రుణమాఫీ కాని రైతులందరితో నేడు జిల్లా కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ పిలుపునిచ్చారు.జనగామ జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లాగా 12 మండలాలు కలిగి ఉంది.కానీ జిల్లా పరిధిలోని రైతులందరికీ రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల వరకు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నప్పటికీ నేటి వరకు మూడు దఫాలుగా రుణమాఫీ నిధులను జమ చేశామని చెప్తున్నారని కానీ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 47 లక్షల మంది రైతులు ఉండగా వీరికి 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీకి నిధులు అవసరమని చెప్పి కేవలం 22 లక్షల మందికి రుణాలు మాఫీ చేసి 17 కోట్లు నిధులు కేటాయించారని అన్నారు.ఈ నిధులు రైతులకు సంబంధించి ఆధార్ కార్డు లింక్ లేకపోవడం,అకౌంట్ సాంకేతిక సమస్యలు ఉండడం,పట్టాదారు పాస్ బుక్ లేకపోవడం,పహాని లేకపోవడం,ఆధార్ కార్డులో పేర్లు తప్పులు ఉండడం బ్యాంక్ అకౌంట్లో పేర్లు తప్పులు ఉండడం అని చెప్పి రైతుల రుణాలు కాఫీ కావడంలేదని చెప్పడం సోచనీయమని ప్రభుత్వం చేతిలోనే సాంకేతిక విద్య విరివిగా ఉందని ఈ సేవ మీసేవ అన్ని రకాల అవకాశాలు ప్రభుత్వం చేతిలో ఉన్నాయని కానీ పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుండా తప్పించుకోవడానికి ఇవన్నీ సాకులు చూపిస్తున్నారని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి చేస్తామని రైతాంగాన్ని రక్షించుకుంటామని రైతులను రుణ విముక్తుల్ని చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చెప్పిందని కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన 2014 నుండి నేటి వరకు రుణమాఫీ కానీ రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని, కుటుంబం రేషన్ కార్డు ఇతర కారణాలు లేకుండా రైతులందరికీ ఏకకాలంలో రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ వానకాలం సీజన్ రైతు భరోసా నిధులను విడుదల చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయడం సిగ్గుచేటని,ఇప్పటికైనా తక్షణమే వానకాలం సీజన్ ప్రారంభమై రెండు నెలలు అవుతున్నందున రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేసి ఖాతాలలో జమ చేయాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులను రక్షించడం అంటే రైతులు పండించిన అన్ని రకాల పంటలకు ఎటువంటి షరతులు లేకుండా ప్రతి కింటాకు 1000 రూపాయల బోనస్ ఇవ్వాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని,అదేవిధంగా 2022 మార్చి ఏప్రిల్ లో కురిసిన అకాల వర్షాలు వడగండ్ల వానల కారణంగా జనగామ జిల్లాలో వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని దీనికి సంబంధించిన నష్టపరిహారం ఇస్తామని ప్రతి ఎకరాకు పదివేలు ఇవ్వనున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించి జీవో ఇచ్చి నిధులు విడుదల చేయడంలో తాత్సారం చూపడం వల్ల రైతులను పట్టించుకోకపోవడం వల్ల ఇంటికి సాగనంపి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని కాబట్టి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ నష్టపరిహారం నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకు అధికారులు అదేవిధంగా ప్రభుత్వ పెద్దలు రైతుల రుణాలన్నింటిని మాఫీ చేసి కొత్త రుణాలు ఇచ్చే ప్రక్రియను ప్రారంభించాలని జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నేడు వేలాది మంది రైతులతో జరుగు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జనగామ జిల్లా కమిటీ కోరింది.